

8.755 టీఎంసీల నిల్వ

సోమశిల: జలాశయంలో శనివారానికి 8.755 టీఎంసీల నీరు నిల్వ ఉంది. 1676 క్యూసెక్కుల వరద వస్తోంది. దిగువకు 210 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.74,200
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.6,664
3 శాతం జీఎస్టీతో	రూ.6,864
నవర (8 గ్రా)	రూ.54,912

గరిష్టం/కనిష్టం
37.0 /29.4

వాతావరణం

వాతావరణంలో తేమ 50 శాతం ఉంది. జిల్లాలో ఆదివారం అక్కడక్కడ ఆకాశం పాక్షికంగా మేఘావృతంతో పాటు ఉక్కపోతగా ఉంటుందని అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

చిన్నారులను పనిలో పెట్టుకుంటే చర్యలు



బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రచారాన్ని నిర్వహిస్తున్న కార్మిక శాఖ అధికారులు

నెల్లూరు(బారకాసు): జిల్లాలో ఎక్కడైనా చిన్నారులను పనిలో పెట్టుకుంటే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉప కార్మిక కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సంయుక్త కార్మిక కమిషనర్ శ్రీనివాసకుమార్‌తో కలిసి శనివారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు నెల్లూరులో విస్తృత ప్రచారం నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల కార్మికుల వ్యవస్థ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎక్కడైనా చిన్నారులతో పనులు చేయిస్తుంటే తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

కామాక్షితాయి హుండీ రాబడి రూ.15.52 లక్షలు



హుండీ కానుకలు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని జొన్నవాడలో కొలువైన మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయంలో హుండీ లెక్కింపు శనివారం చేపట్టారు. ఈఓ గిరికృష్ణ విలేకరులతో మాట్లాడుతూ భక్తులు 27 మే 2024 నుంచి 15 జూన్ 2024 వరకు సమర్పించిన కానుకలను లెక్కింపు చేశామన్నారు. భక్తులు నగదు రూపంలో స్వామి, అమ్మవార్లకు రూ.1,52,4,55 సమర్పించారన్నారు. అన్నదానం హుండీల ద్వారా రూ.1.59 లక్షలు నగదు సమకూరిందన్నారు. బంగారం 163 గ్రాములు, వెండి 303 గ్రాములు భక్తులు అమ్మవారికి కానుకలుగా అందజేశారని తెలియజేశారు. మొత్తంగా రూ.15.52 లక్షలు రాబడి చేకూరిందన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, దేవదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

త్వరలో అన్న క్యాంటీన్ల ప్రారంభం

- మంత్రి నారాయణ



మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరులో త్వరలో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నగరంలోని మద్రాసు బస్టాండ్, స్టోన్ హౌస్‌పేట, బృందావనం తదితర ప్రాంతాల్లో అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాలను పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ రూ.5లకే నిరుపేద ప్రజలకు భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. మంచి ఆహారాన్ని అందించాలని ఇస్కాన్ సిటీ చారిటబుల్ ట్రస్ట్ వారికి ఆహారాన్ని తయారు చేసే బాధ్యతలను అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం ధరహాసం



రోడ్లపైనే ధాన్యాన్ని తూకం వేస్తున్న మిల్లర్లు (ఫైల్)



జిల్లాలో ధాన్యం దిగుబడులు, ధరలు జోష్‌గా ఉన్నాయి. మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడాది ధాన్యం ధరలు ఊహించని విధంగా పలుకుతున్నాయి. ఈ ఏడాది వాతావరణం అనుకూలంగా ఉండడంతో ధాన్యం దిగుబడులు కూడా ఆశాజనకంగానే ఉన్నాయి. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దళారులు, మిల్లర్ల ప్రమేయం లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించింది. మిల్లర్లు కచ్చితంగా ఆర్బీకేల ద్వారానే ధాన్యం కొనాలనే నిబంధన విధించడంతో ధరలు పెరిగాయి. దీంతో పాటు బయట రాష్ట్రాల్లోనూ ధాన్యానికి మంచి డిమాండ్ ఏర్పడి మరింతగా ధర పలకడంతో రైతులకు కాసులు పండించింది. నిల్వ ఉంచుకున్న ధాన్యానికి ప్రస్తుతం రెండింతలుగా పెరిగింది.

- జిల్లాలో రబీ సీజన్‌లో 2,60,033 హెక్టార్లలో వరిసాగు
- 8,11,335 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి
- కోతల సమయంలో పుట్టి పాతిక వేలు అమ్మిన వైనం
- నిల్వ చేసుకున్న ధాన్యానికి తాజాగా రూ.30 వేల నుంచి రూ.35 వేలు

పొదలకూరు : జిల్లాలో 2023–24 రబీ సీజన్లో వరి సాగు చేసిన రైతులకు ధాన్యం సిరులు కురిపిస్తోంది. కోతల సీజన్‌లో పుట్టి ధాన్యం రూ.25 వేల నుంచి రూ.20 వేల వరకు విక్రయించుకున్నారు. రైతులు వెంటనే పండించిన ధాన్యాన్ని అమ్ముకోకుండా ఆరబెట్టుకుని నిల్వ చేసుకున్న ధాన్యానికి



ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతులు

అధిక ధరలు లభిస్తున్నాయి. పుట్టి రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు పలుకుతున్నాయి. జిల్లాలో రైతులు కేఎన్ఎం–1638, కేఎన్ఎం–733, బీపీటీ–5204, ఎంటీయూ–1010, ఎన్ఎల్ ఆర్–34449 సాగు చేసి పండించారు. రబీలో పండిన ధాన్యం దేశీయంగానే అమ్ముడుపోతూ 20 శాతం పెరిగి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. అయితే పండించిన పంటలో 40 శాతం రైతులు అమ్మకుండా ఆరబెట్టుకుని నిల్వ చేసుకున్నారు. ప్రధానంగా కేఎన్ఎం–1638, 344440 తెలంగాణ రకం (షుగర్ లెస్) ధాన్యాన్ని నిల్వ చేయడంతో ప్రస్తుతం ధరలు బాగా పెరిగాయి.

రబీలో 2.60 లక్షల హెక్టార్లల్లో సాగు

ఈ రబీలో 2.60 లక్షల హెక్టార్లల్లో సాగు చేశారు. గతేడాది రబీ సీజన్లో పోల్చిచూస్తే జిల్లాలో లక్ష హెక్టార్ల సాగు విస్తీర్ణం తగ్గినప్పటికీ రైతులు అవకాశం ఉన్నంత వరకు వరిసాగు చేపట్టారు. సాధారణంగా జిల్లాలో రబీ సీజన్లో వరిసాగు అధిక విస్తీర్ణం సాగు చేస్తుంటారు. అయితే రబీలో సకాలంలో వర్షాలు కురవక కరువు కోరల్లో జిల్లా ఉంటుందని రైతులు వరిసాగు మానుకునే పరిస్థితి ఏర్పడగా మీచాంగ్ తుఫాను ప్రభావం వల్ల జిల్లాలో చెరువులు నిండాయే కాని ప్రాజెక్టుల్లోకి అనుకున్న స్థాయిలో నీరు చేరలేదు. ఉన్న సాగునీటితోనే ప్రణాళిక బద్ధంగా ఐఏబీ సమావేశంలో నిర్ణయాలు తీసుకుని వరిసాగుకు నీటిని అందజేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లభిస్తే సంతోషించే రైతులకు 20 శాతం అదనంగా ధరలు లభిస్తుంచడంతో రైతులు ఆర్థిక స్వావలంబన పొందారు. దీంతో పంటలు దిగుబడి అయి ధాన్యం ధరలు సంతృప్తికర స్థాయిలో లభించాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల కంటే 20 శాతం మిల్లర్లే అదనంగా ధరలు చెల్లించారు. పొదలకూరు మండలం తాటిపర్తి తదితర ప్రాంతాల్లో ఎకరాకు 5 పుట్ల ధాన్యం కూడా దిగుబడి అయ్యాయి. కొనుగోలు కేంద్రాల ద్వారా పుట్టి (850 కిలోలు) ఒక్కటింటికి రూ.18 వేలు ప్రకటించగా మిల్లర్లు మాత్రం రూ.24 వేలు వరకు పుట్టికి చెల్లించి కల్లాల్లోనే ధాన్యాన్ని కొనుగోలు చేశారు. సాధారణ రకాలు పుట్టి ఒక్కటింటికి డెల్టా ప్రాంతంలో పల్లెల్లో రూ.28 వేలు, నాన్ డెల్టా ప్రాంతం గ్రామాల్లో రూ.27 వేలు వంతున ధరలు పలుకుతుంటే.. బీపీటీ జిలకర, షుగర్‌లెస్ అయితే పుట్టి రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు కొనుగోలు చేస్తున్నారు.

ధరలు బాగున్నాయి



రబీ సీజన్లో ధాన్యం ధరలు బాగున్నాయి. గిట్టుబాటు ధరల కంటే ఎక్కువ పెట్టి మిల్లర్లే కొనుగోలు చేశారు. ధాన్యాన్ని నిల్వ చేసుకున్న రైతులకు ప్రస్తుతం మంచి గిట్టుబాటు ధరలు లభిస్తున్నాయి. అధిక విస్తీర్ణంలో కేఎన్ఎం–1638 రకాన్ని సాగు చేయడంతో రైతులు ధాన్యాన్ని నిల్వ చేసుకోవడం వల్ల ప్రస్తుతం మంచి ధరలు లభిస్తున్నాయి.

– కే రమణారెడ్డి, రైతు, మహ్మదాపురం

దిగుబడి బాగుంది

రబీలో వరి దిగుబడి బాగుంది. గతేడాది కంటే ఈ ఏడాది దిగుబడి పెరిగింది. వరి విస్తీర్ణం తగ్గినా దిగుబడి పెరగడం వల్ల రైతులు లాభపడ్డారు. రైతులు నిల్వ చేసుకున్న ధాన్యానికి అధిక ధరలు లభిస్తున్నాయి. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ధరలు అత్యధికంగా చెప్పొచ్చు.

– గీతాకుమారి, ఏఓ, పొదలకూరు

నూరు శాతం హాజరుపై దృష్టి సారించాలి

- కలెక్టర్ ఎం.హరినారాయణన్

వెంకటాచలం: అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులు నూరు శాతం హాజరయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులకు సూచించారు. మండలంలోని చెముడుగుంట పంచాయతీ బురాన్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ శనివారం పరిశీలించారు. కేంద్రానికి వస్తున్న చిన్నారుల హాజరు శాతం, అందిస్తున్న భోజనం, గుడ్లు, పాలు మొదలైన వివరాలను సీడీపీఓను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల హాజరు శాతం పెంచేందుకు సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్నీ సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు చేపట్టాలని తెలియజేశారు. నిర్దేశించిన సమయం ప్రకారం పాలు, గుడ్లు, కేంద్రాలకు సరఫరా చేయాలని ఆదేశించారు. అనంతరం చెముడుగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం వివరాలను అడిగి తెలుసుకుని నాణ్యతను స్వయంగా పరిశీలించారు. పదో



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు పట్టికను పరిశీలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

తరగతి విద్యార్థులకు పాఠశాలకు సక్రమంగా వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. నాడు–నేడు పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించి పలు సూచనలు, సలహాలిచ్చారు. ఆయన వెంట డీఈఓ రామారావు, డిప్యూటీ డీఈఓ ప్రసన్నలక్ష్మి, సీడీపీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పూర్ణచంద్రరావు, ప్రధానోపాధ్యాయురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులందరూ మూల్యాంకనంలో పాల్గొనాలి



కళాశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్స్, అధ్యాపకులతో మాట్లాడుతున్న ఆర్ఐఓ

నెల్లూరు (టౌన్): గత నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి ఇంటర్మీడియట్ బోర్డ్ ఆన్‌లైన్‌లో మూల్యాంకాన్ని నిర్వహిస్తున్నదని, ఈ మూల్యాంకనంలో జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అన్ని సబ్జెక్టుల లెక్చరర్లు తప్పనిసరిగా పాల్గొనాలని ఇంటర్మీడియట్ నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఆర్ఐఓ ఏ శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్థానిక డీకేడబ్ల్యూ కళాశాలలో వివిధ కళాశాలల, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు ఈ–ఆన్ స్క్రీన్ వ్యాల్యూయేషన్‌లో పాల్గొనే విధంగా సంబంధిత కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు చర్యలు తీసుకోవాలన్నారు. మూల్యాంకనంలో పాల్గొనని కళాశాలలు, లెక్చరర్లపై బోర్డు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లెక్చరర్లు అందరూ తప్పని సరిగా పాల్గొనాలని, ఈ వ్యాల్యుయేషన్ ప్రక్రియలో పాల్గొనే లెక్చరర్ల సంఖ్య పెంచడానికి సంబంధిత సబ్జెక్ట్ నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఆయా కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కేంద్ర బృందానికి నష్ట వివరాలు అందించండి



అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న జేసీ సేతు మాధవన్


- జేసీ సేతుమాధవన్

నెల్లూరు (దర్గామిట్ట): కరువు, నష్టాలు అంచనా వేయడానికి జిల్లాకు వస్తున్న కేంద్ర బృందానికి వివరాలను అందించడానికి నివేదికలు సిద్ధం చేయాలని జేసీ సేతు మాధవన్ అధికారులకు సూచించారు. ఈ నెల 19, 20 తేదీల్లో కేంద్ర బృందం జిల్లా పర్యటనపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శనివారం ఆయన చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. జిల్లాలో గతేడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు మెట్ట ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులతో పంట నష్టం, రిజర్వాయర్లు, చెరువులు ఎండిపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం, తదితర అంశాలకు సంబంధించిన నివేదికల సిద్ధం చేయాలన్నారు. పంట నష్టాలపై ఫొటో ఎగ్జిబిషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి వివరించాలని సూచించారు. పంట నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందాలు రైతులతో ముఖాముఖి మాట్లాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి, సీపీఓ ఎస్ రాజు, డిప్యూటీ ఎస్ఈ శరత్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓలు మలోల, మధులత, నుడా వీసీ బాపిరెడ్డి, సీపీఓ సుస్మిత, ఆర్‌డబ్ల్యూఎస్, గ్రౌండ్ వాటర్, ఉద్యానశాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వన్నె తగ్గని నిమ్మ

- వర్షాలు కురుస్తున్నా గిట్టుబాటు ధరలు

పొదలకూరు: ఉత్తర భారతదేశంలో వర్షాలు కురుస్తున్నా నిమ్మ ధరలు నిలకడగానే ఉన్నాయి. ఈ ఏడాది దిగుబడి కూడా ఆశించిన స్థాయిలోనే ఉన్నట్లు వ్యాపారులు వెల్లడించారు. ప్రస్తుతం కిలో నిమ్మ కాయలు రూ.40 నుంచి రూ.65 వరకు విక్రయాలు జరుగుతున్నాయి. లూజు (బస్తా) ధర టాప్ రూ.5 వేలు వరకు పలుకుతున్నట్లు వ్యాపారులు తెలిపారు. నిమ్మ తోటలు ప్రతి రాష్ట్రంలో ఉన్నా ఏపీలోని గూడూరు, పొదలకూరు, వెంకటగిరి తదితర ప్రాంతాల్లో దిగుబడి అయినట్టు ఏ ప్రాంతంలోనూ కాయలు సీజన్లతో సంబంధం లేకుండా దిగుబడి కావు. కనుక ఏడాది పొడవునా ఈ ప్రాంతం నుంచి కాయలు ఎగుమతి అవుతుండడం వల్ల ధరలు వర్షా కాలంలోనూ గిట్టుబాటు అవుతున్నాయి. ఈ ఏడాది వర్షాలు కురుస్తున్నా ధరలు



మార్కెట్‌కు వచ్చిన నిమ్మకాయలు

దిగజారక పోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ చాలా మంది రైతుల తోటల్లో కాయల దిగుబడి మోస్తరుగా ఉన్నాయి. భారీగా ధరలు అమ్మిన సమయంలో కాయలు లేని రైతులకు ఇప్పుడు దిగుబడి ఉండడం వల్ల కొంత వరకు వెసులుబాటు ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. పొదలకూరు నుంచి ఢిల్లీ, వారణాశి తదితర ప్రాంతాలకు కాయలు ఎగుమతి అవుతున్నాయి.

మూడు స్కూల్ బస్సుల సీజ్

నెల్లూరు (టౌన్): ఫిట్‌నెస్ లేకుండా తిరుగుతున్న మూడు విద్యా సంస్థల బస్సులను ఎంవీఐ రాంబాబు సీజ్ చేశారు. శనివారం జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో రవాణాధికారులు స్కూల్ బస్సుల తనిఖీ డ్రైవ్ చేపట్టారు. ఎఫ్‌సీ లేకుండా బయట తిరిగితే సీజ్ చేస్తామని రాంబాబు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రవాణా సిబ్బంది పాల్గొన్నారు.



స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న ఎంవీఐ

తీరంలో సందడి



చేపల వేటకు తరలిన బోటు

- వేటకు బయలుదేరిన గంగ పుత్రులు
- 61 రోజుల నిషేధం తర్వాత వేట ప్రారంభం

ముత్తుకూరు: జిల్లాలో తీరం వెంబడి దాదాపు రెండు నెలల తర్వాత శనివారం వేకువజాము నుంచి సందడి నెలకొంది. మత్స్య సంపద పునరుత్పత్తి కాలంగా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ అర్ధ రాత్రి వరకు 61 రోజుల పాటు వేట నిషేధం కొనసాగింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 12 మండలాల్లో 169 కి.మీ. మేర సముద్ర తీరం వెంబడి దాదాపు 98 గ్రామాల్లో సుమారు 1.50 లక్షల మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. దాదాపు 41 వేల మంది చేపల వేటనే జీవనం మార్చుకుని జీవిస్తున్నారు. ఏటా దాదాపు 65 వేల టన్నుల మత్స్య సంపదను సముద్రం నుంచి సేకరిస్తున్నారు. వేట నిషేధకాలం ముగియడంతో శనివారం తెల్లవారు జామున మత్స్యకార గ్రామాల నుంచి పడవలు చేపల వేటకు బయలుదేరాయి. తీరంలో భద్రపరుచుకున్న వలలు, ఇంజిన్లు, డీజిల్ తదితర సరంజామాను సిద్ధం చేసుకొని సముద్రంలోకి తరలివెళ్లాయి. ముత్తుకూరు పంచాయతీ, కృష్ణపట్నం, నేలటూరు, ఈపూరు వెంకనపాళెంలో 488 బోట్ల ద్వారా 936 కుటుంబాలు చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. సముద్రంలో మత్స్య సంపద సమృద్ధిగా లభించే పక్షంలో మత్స్య గ్రామాలకు చెందిన పడవలన్నీ వేటలో నిమగ్నమయ్యే అవకాశం ఉంది.

విద్యతోనే ఉన్నత శిఖరాలు



మాట్లాడుతున్న ఎస్పీ

- ఎస్పీ కె. ఆరిఫ్‌హఫీజ్

నెల్లూరు (క్రైమ్): క్రమశిక్షణతో కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్పీ కె. ఆరిఫ్‌హఫీజ్ పోలీసు పిల్లలకు సూచించారు. నగరంలోని ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో శనివారం 10వ తరగతి ఉత్తీర్ణులైన 101 మంది పోలీసు పిల్లలకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి 11 కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత, రాయితీ సీట్లు కేటాయించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు పిల్లలు ఉన్నత స్థాయిలో ఉన్నారంటే మనందరికి చాలా గౌరవం అని, తొలుత సంతోష పడేది తల్లిదండ్రులేనన్నారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ చదువుల్లో రాణించి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. మీ ఉన్నతిని, మంచి చెడులను తెలిపేది తల్లిదండ్రులు మాత్రమేనని, వారితో ప్రతి విషయాన్ని పంచుకోవాలన్నారు. పోలీసుల సంక్షేమమే తన మొదటి ప్రాధాన్యత అని, మనమంతా ఒకే కుటుంబం అన్నారు. ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీసు పిల్లలు క్రమశిక్షణ కలిగి అన్నింటిలో ముందుండాలన్నారు. కళాశాలల్లో ఉచిత సీట్లు పొందడమే కాకుండా కష్టపడి చదవాలన్నారు. పోలీసు సంక్షేమం కోసం తనవంతు తోడ్పాటును అందిస్తున్న ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణారెడ్డి, ఆర్ఐలు రాజారావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు, పోలీసు అధికారులు, పోలీసు పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదాయ లక్ష్యం.. ఏఎంసీలు దూరం

- గత ఆర్థిక సంవత్సర లక్ష్యం రూ.35.05 కోట్లు.. సాధించింది రూ. 32.51 కోట్లు
- జిల్లాలోని 8 ఏఎంసీలకు గానూ నాలుగు కమిటీలు లక్ష్య సాధనలో విఫలం
- పౌర సరఫరాల శాఖ బకాయిలతోనే లక్ష్యాన్ని చేరలేకపోయామంటున్న అధికారులు


కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

కందుకూరు: 2023–24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు ఆదాయ లక్ష్యానికి కొద్ది దూరంలో నిలిచి పోయాయి. జిల్లాలో ఎనిమిది ఏఎంసీలు ఉండగా, అందులో సగం కమిటీలు ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడంలో విఫలమయ్యాయి. కొన్ని పంటలకు సంబంధించి వసూలు కావాల్సిన మార్కెట్ సెస్ తగ్గిపోవడం, ధాన్యం సేకరణకు సంబంధించి పౌర సరఫరాల శాఖ నుంచి రావాల్సిన బకాయిలు జమకాకపోవడంతో ఆదాయ లక్ష్యాన్ని చేరుకోలేకపోయినట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ లక్ష్యాన్ని ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు. గత మూడు నెలల నుంచి ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం, అధికారులు ఎన్నికల విధుల్లో ఉండడంతో లక్ష్యాలను ఇంకా నిర్దేశించలేదు.

గతేదాది లక్ష్యం రూ. 35.03 కోట్లు

జిల్లాలో కందుకూరు, కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, సర్వేపల్లి, కోవూరు, నెల్లూరు, రాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఆయా కమిటీల పరిధిలో పండే పంట ఉత్పత్తుల విక్రయాలపై సెస్‌ను వసూలు చేయడం, వాటిని రైతుల అభివృద్ధికి వినియోగించడం మార్కెటింగ్ శాఖ లక్ష్యం. జిల్లా పరిధిలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.35.03 కోట్ల సెస్ వసూళ్లను లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించింది. అయితే మార్కెట్ కమిటీల పరిధిలో పంటలపై నుంచి రావాల్సిన సెస్ వసూలు తగ్గిపోవడంతో ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.32.51 కోట్లను మాత్రమే ఏఎంసీలు వసూలు చేశాయి. దాదాపు రూ.2.50 కోట్ల మేర ఆదాయ లక్ష్యాన్ని వసూలు చేయడంలో విఫలమయ్యాయి. వాణిజ్య పంటల ధరలు సక్రమంగా లేక ఆదాయం తగ్గినట్లుగా అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా పత్తి 2022–23లో క్వింటా రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు అమ్ముడుపోగా, 2023–24 ఏడాదిలో ధరలు అమాంతం పడిపోయి కేవలం రూ.5వేల నుంచి రూ.6 వేల వరకు మాత్రమే పలికింది. దీంతో కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి మార్కెట్ కమిటీల పరిధిలో ఆదాయం గణనీయంగా పడిపోయింది. అలాగే జిల్లాలో గతేడాది పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరించారు. అందుకు సంబంధించి మార్కెట్ కమిటీలకు పౌర సరఫరాల శాఖ దాదాపు రూ.19 కోట్ల మేర సెస్ చెల్లించాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు ఆ శాఖ నుంచి రావాల్సిన బకాయిలు రాలేదని మార్కెటింగ్‌శాఖ అధికారులు చెబుతున్నారు. కోవూరు, కావలి, నెల్లూరు, తదితర మార్కెట్ కమిటీల పరిధిలో ఈ బకాయిలు అధికంగా ఉన్నాయని తెలిపారు. ఆ బకాయిలు వస్తే మార్కెటింగ్ శాఖకు లక్ష్యాన్ని మించి ఆదాయం వచ్చేదని అధికారులు భావిస్తున్నారు.

నాలుగు ఏఎంసీలు విఫలం

ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడంలో జిల్లాలోని కందుకూరు, కావలి, ఆత్మకూరు, సర్వేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలు లక్ష్యానికి దూరంగా నిలిచాయి. ఉదాహరణకు కందుకూరు ఏఎంసీకి గతేడాది రూ. 4.60 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇందుకు గానూ రూ. 3.5కోట్ల ఆదాయాన్ని మాత్రమే సాధించింది. పత్తి పంట నుంచి వసూలు కావాల్సిన సెస్ బాగా తగ్గిపోవడమే ఈ స్థాయిలో ఆదాయం పడిపోవడానికి కారణమని అధికారులు చెబుతున్నారు. ఇదే విధంగా మిగిలిన వ్యవసాయ కమిటీల్లోనూ పత్తి పంట నుంచి రావాల్సిన ఆదాయం భారీగా తగ్గడమే లక్ష్యాన్ని చేరుకోలేకపోవడానికి ప్రధాన కారణమని పేర్కొంటున్నారు. మరోవైపు జామాయిల్ కర్ర రేటు పెరగడంతో కొంతలో కొంత ఆదాయం పెరిగిందని, లేదంటే ఆదాయాలు మరింత తగ్గేవని అధికారులు చెబున్నారు. మూడు, నాలుగు నెలల నుంచి అధికారులంతా ఎన్నికల విధుల్లో ఉండడం..మార్కెట్ కమిటీల చెక్‌పోస్టుల వద్ద సరైన నిఘా కొరవడడంతో సెస్ వసూలు సక్రమంగా జరగలేదనే అభిప్రాయం కూడా ఉంది. కాగా నెల్లూరు, కోవూరు, రాపూరు, ఉదయగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీలు మాత్రం ఆదాయ లక్ష్యాన్ని చేరుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంటల సాగు విస్తీర్ణం, ఈ–క్రాప్ బుకింగ్ ఆధారంగా ఆయా మార్కెట్ కమిటీల ఆదాయ లక్ష్యాన్ని కొత్త ప్రభుత్వం నిర్దేశించనుంది. ఈ లక్ష్యం ఇంకా నిర్ధారణ కాలేదని, మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావాల్సి ఉందని అధికారులు చెప్తున్నారు.

పొదలకూరు నిమ్మధరలు (కిలో)



పెద్దవి	: రూ.65
సన్నవి	: రూ.40
పండ్లు	: రూ.30

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్:	రూ.157
లేయర్	రూ.120
బ్రాయిలర్ చికెన్:	రూ.276
స్కిన్‌లెస్ చికెన్:	రూ.306
లేయర్ చికెన్:	రూ.204

క్లుప్తంగా

స్థల వివాదంలో వ్యక్తిపై హత్యాయత్నం

- సోషల్ మీడియాలో రాజకీయకోణంలోనేనని ప్రచారం
- ఖండించిన రూరల్ డీఎస్పీ

నెల్లూరు(క్రైమ్): స్థల వివాదం నేపథ్యంలో శనివారం ఓ వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు..కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన వీరరాఘవేంద్రరావుకు ఇందిరమ్మకాలనీలో రెండు ప్లాట్లు ఉన్నాయి. ఆ ప్లాట్లలో అదేప్రాంతానికి చెందిన ప్రసాద్ ఇళ్లు కట్టారు. తన స్థలంలో కట్టిన ఇళ్లను తొలగించాలని రాఘవేంద్రరావు పలుమార్లు ప్రసాద్‌ను ప్రాధేయపడ్డారు. ఆయన వినకపోవడంతో స్థానికులతో కలిసి జేసీబీతో శనివారం ఇళ్లవద్దకు వెళ్లారు. దీంతో కోపోద్రిక్తుడైన ప్రసాద్ తన అనుచరులతో కలిసి రాఘవేంద్రరావుపై దాడిచేశారు. గాయాలపాలైన రాఘవేంద్రరావు నగరంలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు బాధితుడు నెల్లూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయితే కొందరు దీనికి రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేశారు. రాజకీయ కోణంలోనే దాడి జరిగిందని సోషల్‌మీడియాలో అసత్య కథనాలు ప్రసారం చేయించారు. వీటిని నెల్లూరు రూరల్ డీఎస్పీ పీ వీరాంజనేయరెడ్డి ఖండించారు. స్థల వివాదం నేపథ్యంలోనే దాడి జరిగిందని, ఇందులో ఎలాంటి రాజకీయ కోణంలేదని ఆయన స్పష్టం చేశారు. కేసు పూర్వాపరాలను తెలుసుకున్న తరువాతే ప్రసారం చేయాలని, అసత్య కథనాలను ప్రసారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి


పెంచలయ్య మృతదేహం

సోమశిల: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అనంత సాగరం మండలం మంగుపల్లికి చెందిన యాకసిరి పెంచలయ్య (46) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 9న మంగుపల్లి సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో పెంచలయ్య తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతిలోని ఓ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ పెంచలయ్య మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వృద్ధుడి అనుమానాస్పద మృతి


రమణయ్య మృతదేహం

గుడ్లూరు: మండలంలోని నరసాపురంలోని అటవీ ప్రాంతలో ఓ వృద్ధుడు శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వివరాలు.. గ్రామంలోని ఎస్టీ కాలనీకి చెందిన తలపల రమణయ్య(60)కు వివాహం కాలేదు. శనివారం ఉదయం ఆయన ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో నరసాపురం నుంచి కొత్తపల్లి గ్రామానికి వెళ్లే రహదారి పక్కన అటవీ ప్రాంతంలో మృతి చెంది ఉండడాన్ని గమనించిన యువకులు గ్రామస్తులకు తెలియజేశారు. బంధువులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని చూసి రమణయ్యదిగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై లక్ష్మణరావు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి శరీరంపై దుస్తులు లేవు. కాళ్లు గుడ్డ ముక్కతో కట్టేసి ఉన్నాయి. దీంతో ఎక్కడో హత్య చేసి మృతదేహాన్ని అటవీప్రాంతంలో పడి వేసి ఉంటారేమోనని ఎస్సై అనుమానం వ్యక్తం చేశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరిశ్రమలను స్వాగతించండి

- కావలి ఆర్డీఓ శీనానాయక్



మాట్లాడుతున్న కావలి ఆర్డీఓ శీనానాయక్

ఉలవపాడు: పరిశ్రమలను ప్రతి ఒక్కరూ స్వాగతించాలని, యాజమాన్యం కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని కావలి ఆర్డీఓ శీనా నాయక్ అన్నారు. ఉలవపాడులోని జాతీయరహదారిపై మెస్సర్స్ డీఆర్ ఆగ్రోఫామ్ ఎల్‌ఎల్‌పీ కంపెనీ ఏర్పాటుకు శనివారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ 2.91 ఎకరాల్లో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ తయారీ యూనిట్ ప్రారంభం కోసం వచ్చిన ప్రతిపాదన మేరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పర్యావరణ శాఖకు పంపుతామన్నారు. పర్యావరణానికి వచ్చే ఇబ్బందుల గురించి తెలియజేయగా..పర్యావరణ ఎన్‌జీఓ సంస్థలతో పాటు పలువురు గ్రామస్తులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. కంపెనీ ఆధ్వర్యంలో పంచాయతీల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. స్థానికులు తమకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. పర్యావరణ శాఖ ఈఈ రాజశేఖర్, గుడ్లూరు తహసీల్దార్ రమణ, డీటీ వీరయ్య, సర్పంచ్ నాగలక్ష్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి


శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కే ఆరిఫ్‌హఫీజ్

- ఎస్పీ కే ఆరిఫ్‌హఫీజ్

నెల్లూరు (క్రైమ్): ముస్లింలు కుటుంబ సభ్యులతో కలిసి బక్రీద్ పండగను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ కే ఆరిఫ్‌హఫీజ్ సూచించారు. ఈ నెల 17న బక్రీద్ పండగను పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తి భావం, త్యాగం, ఐక్యతలకు ప్రతీక బక్రీద్ పండగ అన్నారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రధాన మసీదులు, ఈద్గాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మత ఘర్షణలకు తావివ్వరాదని సూచించారు. మతసామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరించినా, రెచ్చగొట్టేలా ప్రసంగాలు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవాంఛనీయ ఘటనలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఉంటే ప్రజలు తక్షణమే స్థానిక పోలీసులకు లేదా 112కు కాల్ చేసి సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో హిందు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగల అప్పగింత


ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ వసుంధరాదేవి

నెల్లూరు(అర్బన్): దర్గామిట్టలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ఎర్రచందనం దుంగలను అటవీశాఖ అధికారులు శనివారం అప్పగించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వసుంధరాదేవి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడికల్ కళాశాల ఆవరణంలోని ఎర్రచందనం చెట్టు గతేడాది గాలివానకు కూలిపోగా అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశామని తెలిపారు. గతేడాది నవంబర్ 11న డీఎఫ్ఓ ఆదేశాల మేరకు సెక్షన్ ఫారెస్ట్ ఆఫీసర్ శేషు వచ్చి చెట్టును పరిశీలించి తీసుకెళ్లి దుంగలుగా కోయించారని చెప్పారు. తిరిగి వాటిని కళాశాలకు స్వాధీనం చేశారని తెలిపారు. ఎర్రచందనం దుంగలు ఎక్కడికి పోలేదన్నారు. ఆమె వెంట డాక్టర్ మస్తాన్‌బాషా, ఏడీ సునీతాపురుషోత్తమ్, తదితరులు ఉన్నారు.

కండలేరు వాగులో వ్యక్తి ఆత్మహత్య


షేక్ ఖాజామస్తాన్ మృతదేహం

మనుబోలు: మనుబోలు సమీపంలోని కండలేరు వాగులో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం గ్రామ సమీపంలో ప్రధాన రహదారి పక్కన కండలేరు వాగులో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కండలేరు ఒడ్డున మోటార్ సైకిల్ నిలిపి ఉండడాన్ని గుర్తించి పరిశీలించగా అందులో మృతుడికి సంబంధించిన ఆధార్ కార్డు, ఫోన్ లభ్యమయ్యాయి. వాటి ఆధారంగా మృతుడు బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన షేక్ ఖాజా మస్తాన్ (40)గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. శుక్రవారం రాత్రి మోటార్‌సైకిల్‌పై మనుబోలు సమీపంలోని కండలేరు వద్దకు చేరుకుని మత్తు మాత్రలు మింగి వాగులో దిగి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఖాజామస్తాన్ నెల్లూరులోని వెంకటేశ్వరపురం పీహెచ్‌సీలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్నారు. అప్పుల కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లుగా సమాచారం. మృతుడికి భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

సండే క్లాసిఫైడ్స్ | సాక్షి

EDUCATION

DIRECT FINAL YEAR

■ 10th, Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS, MA, M.Com, M.Sc, MCA, MBA, MLIS, Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D, BNYS, BPT, 9030030125. [T-3102]

■ డైరెక్ట్ 10th ఒకే సం॥లో ఇంటర్ B.Tech, M.Tech, MBA,MCA, M.Sc, M.Com, MA, MLisc, BLisc, BCA,B.Sc,BBA,B.Com,BA,Paramedical,Phd, B.Voc,M.Voc,RIPS, Nellore @ 80080 10144. [NA-5376]

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-2121]

HOME TUTION

■ 1st to Inter (CBSE, State, ICSE) మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లను మీ ఇంటి వద్ద / ఆన్‌లైన్‌లో బోధించుటకు 20Yrs Exp. ఉన్న టీచర్ కొరకు సంప్రదించండి: 97052 73193. [NA-23487]

REAL ESTATE

■ బాలాజీ రియల్ ఎస్టేట్స్ : ఇళ్ళు, పొలాలు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు కొనదలచిన, అమ్మదలచిన వారు సంప్ర: S.V.సుబ్బారెడ్డి, CPMసెంటర్, బాలాజీనగర్, నెల్లూరు. సెల్: 94410 37366. [NA-23507]

FLAT FOR SALE

■ 3BHK (1600Sft), 2BHK (1500Sft) Flats For Sale in Lucky Enclave at Vedayapalem, Near Kamakshamma Temple, Nellore. Contact: 98664 99009, 94408 23664. [NA-23468]

■ నెల్లూరు జిల్లా పడుగుపాడు రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మల హృదయాలయం ప్రక్కన అపార్ట్‌మెంట్ 2వ ఫ్లోర్ ఫ్లాట్ అమ్మబడును. సంప్రదించండి: 89777 89111, 88851 97250. [N-1246250]

■ నెల్లూరు, కొంట్ ఆఫీస్ సెంటర్, బుల్లెట్ షోరూమ్ వెనుక రిత్విక్ ఎన్‌క్లేవ్‌లో కారుపార్కింగ్, ఉడ్ వర్క్ గల 3 బెడ్‌రూం హౌస్ (1490 Sft) అమ్మబడును. సంప్రదించండి: 94944 71908. [NA-620]

■ నెల్లూరు,మాగుంట లేఅవుట్ మెయిన్‌రోడ్‌లో పావనీ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో అన్ని సౌకర్యములతో డూప్లెక్స్. 3 BHK Flat. 1853 Sq.feet, E/F అమ్మకమునకు కలదు. ఫోన్: 80747 84246. [V- 2571]

■ Flat For Sale : అన్నమయ్య సర్కిల్ నుండి కొండాయపాలెం వెళ్లే రూటులో గంగోత్రినగర్‌లో వరుణ్ రెసిడెన్సీ నందు 2BHK (1050Sft) & 3BHK (1800Sft) గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి. వివరములకు సంప్రదించండి : 63014 30789, 99663 77867. [NA-23472]

■ నెల్లూరు, బి.వి.నగర్, సంఘమిత్ర స్కూలు ఎదురుగా, ఆధునిక వసతులతో NUDA మరియు AP RERA నిబంధనలను అనుసరించి గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్న Sanghamitra Homes Apartment నందు 2BHK Flats అమ్మకమునకు కలవు. సంప్రదించండి : 99593 90066, 92472 56585, 94933 09777. [NA-23475]

HOUSE FOR SALE

■ Guest House for Sale, Sites area 108 anks, Constr 11 anks, read to Use, 40 Laks Only, Podalakur. Contact: 9347556677, 9908098799. [NA-23481]

■ Independent House West Facing 21 Ankanams Sai Krishna Nagar Layout, Opp : Bharat Petroleum, N.T.R.Nagar Bypass, Nellore. Ph : 78938 44786, 72077 07786 [V- 2562]

■ నెల్లూరు పొదలకూరురోడ్ కొత్త ఇళ్ళు తూర్పు ఫేస్ 13 లేదా 16 లేదా 22 అం॥ స్థలంలో 2 / 3 BHK మీరు కోరిన విధంగా మీ బడ్జెట్‌లో కట్టి ఇవ్వబడును. 53లక్షలు / 85% లోన్. సంప్ర: 94402 76188. [NA-23441]

■ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. నెల్లూరు భక్తవత్సల నగర్‌లో 33 అంకణాల స్థలం, ఉత్తరం ఫేస్, 3 పోర్షన్లు ఇల్లు 1.60 Cr. వివరములకు సంప్రదించండి: 89778 88822. [NA440]

ప్రకటన గోరంత స్పందన కొండంత



■ నెల్లూరు సిటీ నవాబుపేటలో 12 అంకణాల స్థలంలో 25అంకణాల కట్టబడి క్రింద డబుల్ బెడ్ రూమ్ , 1st ఫ్లోర్ సింగిల్ బెడ్‌రూమ్ ఆపైన ఒక్క రూమ్ గల ఇల్లు అమ్మబడును. ధర: 55లక్షలు. సంప్రదించండి: 98489 97364. [NA-635]

PLOT FOR SALE

■ Urgent Sale Commercial Site : 80 anks DTCP Plot for Sale @ 65,000/- per ank, Podalakur.Cell: 9347556677, 9908098799. [NA-23480]

■ ఆత్మకూరు నెల్లూరుపాళెం ఇంజనీరింగ్ కాలేజి వద్ద DTCP అప్రూవ్డ్ లే అవుట్ నందు 40,60 అంకణాల తూర్పు ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి: 94415 82575, 93812 43199. [NA-11111]

■ నారాయణ హాస్పిటల్ దగ్గర 2BHK, పార్థసారధి ఫ్లాట్-17,జనచైతన్య ఫ్లాట్-10A, గుండ్లపాలెంలో రోడ్ బిట్, సత్యంజీ ఆర్క్ -50, మోదరన్ లే అవుట్ ఫ్లాట్-20A. సంప్ర: 98664 10052. [N - 1249374]

■ ఇన్వెస్ట్‌మెంట్‌కి / వెంటనే ఇల్లు కట్టుకొనుటకు నెల్లూరు, పరిసర ప్రాంతాలలో తక్కువ బడ్జెట్‌తో ప్లాట్లు కలవు. వివరములకు సంప్రదించండి: 77806 89612. [NA-23486]

■ పడారుపల్లి పాండురంగ లే అవుట్‌లో 60, 40 అడుగుల రెం రోడ్డుకు దగ్గర ఉన్న 30 అం॥ల South Facing Open Plot అమ్మకానికి కలదు. అం॥1,75,000/-.9390845455,9949921853. [NA - 23516]

■ న్యూ వెండర్ గొలగమూడిలో NUDA with RERA అప్రూవ్డ్ 25, 33 అం॥ల ప్లాట్లు అమ్మబడును. 1 అం॥ రేటు 65,000/-. (కోడింగ్ Only). సంప్రదించండి. సెల్ : 90100 23125. [NA-23512]

■ ఆత్మకూరు నెల్లూరుపాళెం ఇంజనీరింగ్ కాలేజి వద్ద DTCP అప్రూవ్డ్ అవుట్ నందు 40, 60 అంకణాల గల తూర్పు ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర: 94415 82575, 93812 43199. [NA-6455]

■ నెల్లూరు,ఏ.సి.నగర్,మోక్షా అపార్ట్‌మెంట్ ఎదురు 40 అడుగుల వెడల్పు సిమెంటు రోడ్డు ఆనుకొని ప్లాటు నెం.169 & 170 ఒక్కొక్కటి 33 1/3 అం॥ తూర్పు ఫేసింగ్ గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ కలిగిన ప్లాట్లు అమ్మబడును. సెల్: 99859 42786. [NA-6467]

RENT / LEASE

■ Commercial Space 3200 Sqft అద్దెకు కలదు. నెల్లూరు, రామలింగాపురం 2వ వీధిలో East Facing 1st Floor Rent / Lease. వివరములకు సంప్రదించండి: 99454 58899. [NA-23434]

FOR SALE

■ ధనలక్ష్మీపురం, సహజ లేఔట్ ప్లాట్ నెం. 195 తూర్పు వాకిలి 33 1/2 అంకణాల స్థలం అమ్మబడును. Ph: 9542724422 [WB-8456]

SHOP FOR SALE

■ షాపు అమ్మబడును. నెల్లూరు చిన్నబజారులోని జైఆంధ్ర మెడికల్స్ ప్రక్కన,శిఖరం వీధికి ఎదురుగా షాపు అమ్మకమునకు కలదు. Ph: 9440254532, 9618185491, 9885440253, 9966695850. [NA-5372]

TO-LET

■ TO-LET : Flat No.205-2 BHK Pavan pinnacle apartment Children park area, with car parking, cont:9952904421, 9440096350 [C-800281]

■ నెల్లూరు, ధనలక్ష్మీపురం (గుండ్లపాలెం) నారాయణ ఒలంపియాడ్ స్కూలు దగ్గరలో గల ఇండిపెండెంట్ 2BHK నూతన భవనం. రూ: 10,500/-బాడుగకుకలదు.సంప్ర:8179122241. [NA-23513]

■ నెల్లూరు, ఉస్మాన్‌సాహెబ్‌పేట, వాణీశ్రీ వీధిలో గల శిలంతస్తుల బిల్డింగులో 2డబుల్ బెడ్ రూమ్‌లు, ఒక సింగిల్ బెడ్‌రూమ్ బాడుగకు కలవు. రూ॥ 7,500/- & 6,500/-. సెల్:77804 73748. [NA-23482]

■ బృందావనం గణేష్ మెస్ ఎదురుగా సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్ ఫోర్త్ ఫ్లోర్‌లో సింగిల్ బెడ్ రూమ్ ఫ్యామిలీకి హౌస్ బాడుక్కి ఇవ్వబడును. 99630 14114 [G-9434]

SERVICES

■ బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి: 2347011. [NA-5367]

FOR SALE

■ 82.5 K.V.A కిర్లోస్కర్ జనరేటర్ రన్నింగ్ కండీషన్‌లో అమ్మబడును. 1Ton విండో AC లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 98499 98265. [NA-11127]

TOURS & TRAVELS

■ తేది 7.7.24 నెల్లూరు నుండి 2+2, హైటెక్ బస్సు ప్రయాణం, 6రోజులు, రామేశ్వరం యాత్ర. ఉ॥ కాఫీ, టిఫిన్, భోజనం వసతులతో సంప్ర: S.V.S.ట్రావెల్స్, సెల్: 9494285654. [NA-23506]

WANTED

■ Wanted Accountant Experienced (Tally) Salary : 15000/-. Cantact: 73373 35945, 73373 35941. [N-1249328]

■ Urgently Required Female Tele Callers for Bank Purpose in Nellore. Further Details Contact : 73960 97045. [NA-6461]

■ Wanted English Teacher For 1st to 5th & 6th to 9th, Lady PET. Contact: 93980 19296, 96184 52123. [NA-23503]

■ Wanted Teachers for UKG & Maths, English Teachers Upto 5th Class,Also Physics Teacher. English Fluence is Must. Sri Swami doss EM School,Balaji Nagar. 9908553452. [NA-23505]

■ Wanted Lady Teachers for Primary Hindi, Maths Corrections, P.E.T, Spoken English etc., to work in a school at Vedaya palem, Nellore-4. Contact: 99638 26419. [NA-6466]

■ Wanted Spoken English, Tutors (5.30pm to 7.00pm) & Wardens (Male & Female). Contact: Sri Netaji Pilot High School, Nellore. Cell : 85005 52203, 94414 34138. [NA-6465]

■ Wanted Female Teachers for UKG, 2nd Class & English,Maths,Science Teachers for 3rd to 6th Classes. Contact : SKCEM School, Santhapet, Nellore. 94405 49459. [NA-23502]

■ Wanted Teachers (F) for PS & HS Phy & Eng (M/F) with min 2yrs Experience. Contact:SMMI EM High School. Venkateswara Puram, NLR. Cell : 93923 31472. [NA-6464]

■ W/M&AC Engineers and Office Admin are required to work in a leading company in Nellore. 7013046705 [HA-11374]

■ Wanted Vice Principal, Pre primary Teachers Primary : English, High School : Telugu, Physics, Computer & Soft Skills. Balaji Nagar, Nellore. For more Details Contact : 91777 61633, 99894 33348. [NA-6451]

■ 1) Sales Engineers / Executives, 2) Service Engineers / Technicians, Required for a Reputed Air Compressors Company. Contact : ✆ 98481 13083, 77805 26322, Email : coastguru@gmail.com [B-307]

■ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (ఎక్విప్ & పార్టీవేర్‌లో అనుభవం ఉండాలి). ఇంటర్వ్యూ: 17-06-2024 సోమ॥. సం.ప్ర: డైస్ సర్కిల్, నర్తకి సెంటర్, నెల్లూరు. [L-40]

■ గూడూరు Airtel షోరూం నందు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేయుటకు యువకులు కావలెను.అర్హత:10thపాస్,గూడూరు పరిసరప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర: 98491 41777. [N-1246115]

■ KTM బైక్ షోరూం నందు పని చేయుటకు లేడీస్ & జంట్స్ సర్వీస్ అడ్వైజర్స్ కం కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. బయోడేటాతో సంప్ర: HDFC బ్యాంక్ ఎదురు, వేదాయపాళెం.NLR 70135 69269. [NA-603]

■ హౌస్‌కీపింగ్ బాయ్స్, రూమ్ సర్వీస్ బాయ్స్ మా హోటల్‌లో పని చేసేందుకు కావలెను. సంప్రదించండి:హోటల్ అభిరాం,ఆచారి వీధి, నెల్లూరు. సెల్: 93984 95405. [NA-2658]

■ డి.టి.పి ఆపరేటర్ కావలెను. డాక్యుమెంటు రైటర్ ఆఫీసు నందు తెలుగు & ఇంగ్లీష్‌లో కంప్యూటర్ నందు టైపు చేయుటలో అనుభవం కలిగిన వారు కావలెను. కారుమంచి శేషయ్య, 93471 02232. [NA-7219]

■ బిల్లింగ్ సెక్షన్‌కు లేడీస్, హెల్పర్ బాయ్స్, సేల్స్‌గర్ల్స్, సూపర్‌వైజర్స్, వాచ్‌మెన్స్ రెడిమేడ్ షాపు నందుకు కావలెను. వివరములకు సంప్రదించండి:9492221910, 9398644232. [NA - 23398]

■ అమ్మ నావెల్టీస్ నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. జీతం: 8000/- to 11000/-. కాపువీధి, నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 92464 35292, 73307 90839. [NA- 23458]

■ మా బైక్ షోరూం నందు పని చేయుటకు మెకానిక్స్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కనీసం 2 నుండి 3 సంవత్సరాల అనుభవం ఉండవలెను. ఆకర్షణీయ జీతం.9392175115, 93921 85115. [NA-630]

■ శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్: కొండాయపాళెం గేట్ ఎదురువీధి, నెల్లూరు. సంప్రదించండి: 88855 67277, 89850 48177. [NA-6463]

■ మా సంస్థ నందు పని చేయుటకు అనుభవం కలిగిన Civil Engineers, Site Supervisors కావలెను. Attractive Salary ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి: 91774 80029. [NA-23494]

■ అడ్వకేట్ ఆఫీస్ నందు తెలుగు మరియు ఇంగ్లీష్ తెలిసి కంప్యూటర్ టైపింగ్‌లో హైయర్ లేదా లోయర్ పాస్ అయిన వారు కావలెను. వివరాలకు సంప్రదించండి : 99890 49947. [NA-6460]

■ మల్టీనేషనల్ కంపెనీలో గుడ్ Opportunity యువతి/యువకులకు గృహిణులకు, నిరుద్యోగులకు, రిటైర్డ్ పర్సన్స్‌లకు సువర్ణావకాశం. పార్ట్ / ఫుల్ టైం. సంప్రదించండి: 78158 31615. [NA-23467]

■ Chittoor & Kadapa జిల్లాలో SBIనందు Out sourcingపద్ధతిలో పనిచేయుటకుBREలు కావలెను. ఏదేని డిగ్రీ చదివిన M/F అభ్యర్థులు కావలెను.S:16,000+ఇన్సెంటివ్స్. 8886688579. [T-2120]

■ గైనకాలజిస్ట్ & OT టెక్నీషియన్ కావలెను. అన్ని సదుపాయాలు గల ములుగు, వరంగల్‌లోని ఒక హాస్పిటల్‌లో ఫుల్ టైమ్ కొరకు సంప్రదించండి నెం. 9949015656. [Z-1080589]

■ కన్సల్టెన్సీ కాదుVP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా,నర్సులు , వంటవారు,RMP&డ్రైవర్స్ కావలెను. జీ: 15000 -40000,ఫ్రీరూం+భోజనం.Hyd.9014885406. [HA-250]

■ Sanjay Ghodawat యూనివర్సిటీకి B.Tech / Admisions చేయుటకు Lady Tele Counselleros కావలెను. Office or Work From Home. Qlf: Any Degree. సంప్రదించండి: 99598 99798, 96400 60006. [NA-23499]

■ ఫైనాన్స్ కంపెనీ నందు నెల్లూరు, గూడూరు, కావలి, ముత్తుకూరు, ఇందుకూరుపేటలో పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ & సిసింగ్ కొరకు కావలెను & నెల్లూరు టౌన్‌లో లేడీ టెలికాలర్స్ కావలెను. ఫోన్: 6281686353 / 7981558868 [HA-229]

■ ప్రముఖ Diagnostic center నందు పని చేయుటకు Front Office Staff కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం కనీసం 2సం॥ అనుభవం కలిగి ఉండవలెను.లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Cont: Neuberg S.S Diagnostics, Opp. Vijaya Mahal gate, Contact Timing : 9.00AM to 1.00PM Ph:No:9100794331,0861-2311055. [NA-3921]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.